# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు.. ముఖ్యమంత్రికి ఆహ్వానం



**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా శనివారం నాడు ముఖ్యమంత్రి వారి కార్యాలయములో ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు కలిసి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, దేవదాయ కమిషనరు కె.రామచంద్రమోహన్, ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్ నాయుడు, దేవస్థానం కార్య నిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకులు, వేదపండితులు ముఖ్యమంత్రి వారిని కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు దేవస్థానం తరుపున ఆహ్వానించారు. ఈసందర్భంగా దేవస్థానం ప్రచురించబడిన కాఫీటేబుల్ పుస్తకమును ముఖ్యమంత్రి వర్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమములో ముఖ్య మంత్రికి వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలు, శ్రీస్వామి అమ్మవార్ల జ్ఞాపిక అందజేయడం జరిగింది.


# కర్నూలు | నంద్యాల వార్త

8 ఫిబ్రవరి 2026 ఆదివారం పేజీలు 4


# టమోట రైతు.. దిగాలు..!

రైతు ఆరగాలం శ్రమటోర్చి.. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక దిగాలు పడుతూ ఆర్థికంగా చితికిపోయి వ్యవసాయం దండగా అనే స్థాయికి దిగజారే రోజులు దాపురించాయి. ప్రతి ఏడాది ఏదో రూపంలో ప్రకృతి వైపరిత్యాలు, గిట్టబాటు ధరలు లేకపోవడం, వ్యవసాయానికి పెట్టిన పెట్టు బడులు చేతికిరాక ప్రతి ఏడాది తనకున్న కాస్తో కూస్తో పొలాన్ని బ్యాంకులకు ప్రైవేటు వ్యక్తులకు తనకా పెట్టి నిస్సహాయ స్థితిలో కొట్టు మిట్టాడుతున్నాడు. ఈ ఏడాది వర్షాలు అధికంగా రావడం, కొన్ని పంటలు పూర్తిగా చేతికి అందకపోవడం. మరింత భారంగా మారింది. కాస్తో కూస్తో టమోట దిగిబడి బాగా రావడంతో సంతోషించిన రైతుకు గిట్టుబాటు ధర లేకపోవడం. బాధాకరమైన విషయం.





**కర్నూలు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి :** ఉమ్మడి జిల్లాలోని అత్యధికంగా టమోట, వేరుశెనగ, కంది, పత్తి తదితర పంటలు సాగు చేసినా దిగుబడులు సరిగ్గా రాకా, వచ్చిన పంటకు గిట్టబాటు దర అందడంలేదు. రైతు ఇత్తనం మొదలుకొని పంటను అమ్ముకునే వరకు మోసానికి గురి అవుతూనే ఉన్నాడు. ఉమ్మడి కర్నూలు జిల్లా 4,800 హెక్టార్లలో టమోట సాగు అవుతోంది. అయితే మార్కెట్ ధరలలో ఒడిదుడుగులు కారణంగా ప్రతి ఏడాది. సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. జిల్లాలో పత్తికొండ నియోజకవర్గం టమోట సాగుకు ప్రసిద్ధి. దీంతోపాటు కోడుమూరు, ప్యాపిలి, ఆస్పరి, దేవనకొండ వెల్దుర్తి ప్రాంతాల్లో టమోటను విస్తారంగా సాగు చేస్తున్నారు. ఖరీఫ్, రబి సీజన్లలో ఈ పంట సాగు అవుతోంది. ఆంధ్ర ప్రదేశ్ లో టమోట హోల్సేట్ మార్కెట్ మదన పల్లి తర్వాత, పత్తికొండ రెండో అతిపెద్దిగా గుర్తింపు పొందింది. టమోట రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం పత్తకొండ మండలం దూదెకొండ, కోతరాళ్ల గ్రామాల వద్ద సుమారు 11 కోట్ల వ్యయంతో టమోట ప్రాస్సుంగ్ యూనిట్ నిర్మాణం సాగుతోంది. దీని ద్వారా గంటకు 1 టన్ను టమోటను ప్రాసెస్ చేసి సాస్, పచ్చళ్ళ, తయారు చేస్తారు. పండించిన పంట గిట్టుబాటు ధర లేనప్పుడు ప్రభుత్వమే కొనుగోలు చేసి వివిధ రకాలు పచ్చళ్ల, కెచప్ తయారు చేస్తుంది. ఇటీవలే టమోట రేటు అమాంతంగా పడిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రైతు మార్కెట్ల ద్వారా టమోట కొనగోలు చేస్తామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణకు రావడంలేదు. పత్తికొండ మార్కెట్లో బుధవారం కిలో రూ. 1 నుంచి 5 ల మధ్య ధర పలకడంతో టమోటాను కోత, మరియే గ్రేడింగ్, మార్కెట్ కు తరలించే రవాణ ఖర్చుల కలుపుకుంటే అణా పైసా చేతికి అందడంలేదని రైతులు వాపోతున్నారు. టమోటకు గిట్టుబాటు ధర లేకపోవడంతో హోల్ సేల్ వ్యాపారులు 7 తేదీ నుంచి కొనుగోళ్లు నిలిపివేస్తామని తెలియజేశారు. మార్కెట్ కమిటీ వారు 7 వ తారీకు నుంచి రైతులు మార్కెట్కు టమోటాను తీసుకురావద్దని ప్రకటన చేశారు.

**పందికోనకు చెందిన టమోట రైతు: రంగస్వామి**



ఈ రోజు పత్తికొండ టమోట మార్కెటు తన ఎకరం పొలంలో పండించిన పంటను 33 గంపలు తీసుకొని వస్తే కేవలం రూ 170 మాత్రమే చేతికి రావడంతో ఆటోబాడుగ సైతం తక్కువ పడిందని తన బాధను వ్యక్తం చేశాడు. ప్రభుత్వం టమోటో రైతును ఆదుకోవాలని కోరాడు.

**దేవనకొండ గ్రామం : మహిళా రైతు జయమ్మ**



మార్కెటు పది బాక్సుల టమోటను తీసుకువస్తే కేవలం రూ.150 మాత్రమే చేతికొచ్చాయని వాపో యింది. గిట్టుబాటు ధర లేక పోవడంతో కుటుంబాన్ని పోషించ లేక వలస వెళ్లే పరిస్థితి దాపురించిందని తన ఆవేదనను వ్యక్తం చేసింది.

## బనగానపల్లె పట్టణంలో నగల దుకాణంలో చోరీ..!

: 40 తులాల బంగారు 12 కేజీల వెండి అపహరణ

: వరుస చోరీలతో భయాందోళనలతో పట్టణ ప్రజలు

**బనగానపల్లె ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** బనగానపల్లె పట్టణంలో వరుసగా జరుగుతున్న చోరీలతో ప్రజలు భయాందోళనలకు గురి అవుతున్నారు. గతంలో కర్నూలు రహదారిలో ఉన్న బిసి కాలనీలో ఒక ఉపాధ్యాయుడు ఇంటికి తాళం వేసి వెళ్ళగా తాళం పగుల కొట్టి బంగారు నగలు ఎత్తుకెళ్లారు. ఇదిలా ఉండగా శుక్రవారం అర్ధరాత్రి పాత పోలీస్ స్టేషన్ పక్కనే ఉన్న శ్రీనివాసా జ్యువెలర్స్ అనే నగల దుకాణంలో దుండగులు చోరీకి పాల్పడి దోపిడీ చేశారు. నగల దుకాణం కు తాళం వేసి ఉన్నప్పటికీ షాపు తాళాన్ని పగలగొట్టి దుండగులు దుకాణంలోకి ప్రవేశించి దుకాణంలో ఉన్న 40 తులాల బంగారు నగలు, 12 కేజీల వెండిని దోచుకెళ్లినట్టు నగల షాపు యజమాని గోవిందు వాపోయారు. ఈ దుకాణము పాత పోలీస్ స్టేషన్ ప్రక్కన కమాండ్ల వద్ద పోలీస్ స్టేషన్ పక్కనే ఉండడం గమనార్హం. వరుస చోరీలతో పట్టణ ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారు. పోలీసులు ఈ చోరీలపై గట్టి చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



## క్యాంపు కార్యాలయంలో.. మంత్రికి ప్రజా వినతులు



**బనగానపల్లె ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దనరెడ్డికి శనివారం తన క్యాంపు కార్యాలయంలో ప్రజలనుండి వినతులు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించిన మంత్రి ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ అర్జీలు ఉదయం నుండి మధ్యాహ్నం వరకు కొనసాగాయి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, బాధితుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని అర్జీదారులకు హామీ ఇచ్చారు. అదే సమయంలో న్యాయ బద్ధమైన అంశాలపై అక్కడిక్కడే సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇందులో రెవెన్యూ సమస్యలు, నూతన పింఛన్లు ఉద్యోగ మరియు ఉపాధి అవకాశాలకు సంబంధించిన విజ్ఞప్తులు ఎక్కువగా వచ్చినట్లు సమాచారం అయితే మంత్రి ఆయా సమస్యలను తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. దీంతో మంత్రి అర్జీలపై స్పందించిన తీరుకు బాధితుల నుంచి ఆనందం వ్యక్తమైంది.

## వ్యర్థాల నిర్వహణలో సమర్థత పెంచాలి

: మున్సిపల్ కమిషనర్లకు కలెక్టర్ ఆదేశాలు

**కర్నూలు, ఫిబ్రవరి 07,ప్రభాతవార్త :** ఎన్జీటి నిర్దేశాల ప్రకారం వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేసి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్ ప్రక్రియలపై కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు, గూడూరు మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షలో భాగంగా వివిధ మున్సిపాలిటీలలో రోజువారీగా సేకరించే వ్యర్థాల మెట్రిక్ టన్నుల వివరాలు, తడి మరియు పొడి చెత్త పరిమాణాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడి చెత్తను విండ్రో కంపోస్టింగ్ పద్ధతిలో వ్యవసాయ ఎరువుగా మార్పు చేయాలని సూచించారు. పొడి చెత్తలోని ప్లాస్టిక్, గాజు, పేపర్ వంటి పదార్థాలను వేరు చేసి రీసైక్లింగ్‌కు అనుకూలంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డంపింగ్ యార్డులలో పేరుకుపోయిన వ్యర్థాలను త్వరితగతిన తొలగించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఫ్యామిలీ యూనిఫైడ్ సర్వేలో పురోగతి సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగి రెడ్డి, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అవ్వ నామ స్మరణంతో.. మార్మోగిన కోసిగి కొండలు..!





**కోసిగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** కోసిగి ప్రజల ఇలవేల్పు అయిన శ్రీరేణుక యల్లమ్మ రథోత్సవం గురువారం సాయంత్రం అత్యంత వైభవంగా, రమణీయంగా కన్నుల పండువగా జరిగింది. సాయం సంధ్య వేళ ఉదయభానుడు కనుమరుగ వుతుండగా యల్లమ్మ అవ్వ నామ స్మరణతో కోసిగి కొండలు మారుమ్రోగాయి.. ముందుగా సాంప్రదాయ ప్రకారం దొర ఇంటి నుండి పూర్ణకుంభం మేళతాళాలతో రాగా అర్చకులు ఆ కుంభాన్ని స్వీకరించి యల్లమ్మకు పూజలు నిర్వహించిన అనంతరం ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగారు. అశేష జనవాహిని జయజయ ధ్వనులు పలుకుచుండగా ఆనందోత్సవాల మధ్య భక్తులు అరటి పండ్లను రథంపై వేస్తుండగా వంద మీటర్ల వరకు రథంను భక్తులు లాగి తిరిగి యధాస్థానంలో రథాన్ని ఉంచారు. ఈ సందర్భంగా అవ్వను దర్శించుకోవడానికి భక్త జనం పోటేత్తారు. దీంతో ఎటు చూసినా భక్త జనమే..జనమే.. ఎక్కడ లేని ప్రజలు ఈ రథోత్సవానికి తరలి వచ్చారు..దీంతో గ్రామం యల్లమ్మ భక్తులతో కిక్కిరిసి పోయింది.. ఈ రథోత్సవంకు మంత్రా లయం టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి, తన అనుచరులతో కలసి ఉదయమే అవ్వను దర్శించుకున్నారు.. వీరితో పాటు కోసిగి మండల నాయకులు రామి రెడ్డి, ముత్తారెడ్డి, అయన్న, వక్రాణి వెంకటేశ ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అలాగే మాజీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి, వారి అనుచరులతో కలసి రావడంతో వీరి రాకతో టీడీపీ శ్రేణులు కార్యకర్తలు ఈలల వేసుకుంటూ రథోత్స వానికి వచ్చారు..అలాగే వైయస్సా ర్‌సిపి నుండి



ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి తనయుడు ప్రదీప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి లను కూడా వైకాపా కార్య కర్తలు సంబరం చేసు కుంటూ రథోత్స వానికి తీసుకొచ్చారు.. అయితే ఇరు వర్గాల మధ్య ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు చోటు చేసు కోకుండా ఎమ్మిగనూరు డిఎస్‌పి భార్గవి నేతృత్వం లో సిఐ మంజునాథ్ ఎస్ఐ లు రమేష్‌రెడ్డి, అశోక్ కుమార్, నిరంజన్ రెడ్డిలు పోలీస్ బందో బస్తు నిర్వహించారు. రథోత్సవంకు పాల్గొన్న భక్తులు కల్లుతో, ఉప్పు, గుగ్గిళ్లతో రేణుకా యల్లమ్మవ్వకు నైవేద్యం సమర్పించుకోవడం విశేషం..

## రిజిస్ట్రేషన్‌లో.. లంచాలు తీసుకోవద్దు

: ఐవిఆర్ఎస్ నివేదికల మేరకు కలెక్టర్ సీరియస్

: అక్రమంగా డబ్బులు తీసుకుంటే కఠిన చర్యలు

: స్లాట్ బుకింగ్ పై అవగాహన కల్పించాలి



**కర్నూలు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ప్రజలకు నాణ్యమైన సేవలు అందించి రిజిస్ట్రేషన్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ సిరి అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ నుంచి జిల్లాలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులతో పాజిటివ్ పబ్లిక్ పర్సెప్షన్ అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ శాఖపై ప్రజల్లో అనుకూల అభిప్రాయం తక్కువగా ఉందని ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ద్వారా తెలుస్తోందన్నారు. డిజిటల్ విధానంలో ఆటోమేటిక్ రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని సూచించారు. డాక్యుమెంట్ రైటర్లు లేదా మధ్యవర్తులపై ఆధారపడకుండా, స్లాట్ బుకింగ్ ద్వారా పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్ పూర్తి చేయవచ్చని ప్రజలకు వివరించాలన్నారు. అధిక మొత్తంలో డబ్బులు చెల్లించకుండా ఉండేందుకు రిజిస్ట్రేషన్ చార్జీలను నోటీసు బోర్డుల్లో ప్రదర్శించి అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. కోసిగి, ఆస్పరి, నందవరం, మంత్రాలయం తదితర మండలాల్లో సేవలు సరిగా లేవని, అనధికారికంగా డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదులు ఉన్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొంతమంది అధికారులపై సస్పెన్షన్ చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తుచేస్తూ, ప్రజలతో మర్యాదగా వ్యవహరించి ఎలాంటి అక్రమ వసూళ్లు చేయకుండా సేవలు అందించాలని సూచించారు. రిజిస్ట్రేషన్ శాఖలో గిఫ్ట్ డీడ్, పార్టిషన్, ట్రాన్స్ఫర్, మార్టుగేజ్ వంటి ప్రక్రియలపై చిన్న వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో ప్రచారం చేయాలని తెలిపారు. పాంప్లెట్లు తయారు చేసి పీజీఆర్ఎస్ కార్యక్రమాల సమయంలో ప్రజలకు అందించాలని సూచించారు. ప్రతి పది రోజులకు ఒకసారి రిజిస్ట్రేషన్ సేవలపై ప్రెస్ నోట్లు విడుదల చేయాలని, కార్యాలయాల్లో అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి సేవల నాణ్యతను మెరుగుపరచాలని డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్‌కు సూచించారు. జిల్లాలో రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైతే విజయవాడ కమిషనరేట్‌కు తెలియజేసి పరిష్కారం చూపుతామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ భార్గవ్‌తో పాటు జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల అధికారులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు.. మంత్రి లోకేష్‌కు ఆహ్వానం

**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 7,ప్రభాతవార్త :** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి 8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరిగింది. కాగా శనివారం నాడు రాష్ట్ర మానవ వనరులశాఖ అభివృద్ధి మరియు ఐ.టీ, కమ్యూనికేషన్లశాఖ మంత్రి నారా లోకేశ్ కు ఆహ్వానపత్రికను అందజేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డారాజశేఖరరెడ్డి, ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు మంత్రినీ కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులకు వేదాశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాలను అందజేయడం జరిగింది.



## పత్తికొండలో వైసీపీ పార్టీ గెలవదు..!

- ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

- మార్కెట్‌యార్డు డైరెక్టర్‌ని మరిచిన అధికారులు, పార్టీ నేతలు - ఎంపీపీ, సర్పంచ్ గైర్హాజరు

**మద్దికెర, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో శనివారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు సంపూర్ణత అభియాన్ 2.0 అనే కార్యక్రమాన్ని ప్రారంభించి కరపత్రాలు విడుదల చేశారు. కస్తూర్బా పాఠశాలలో అదనపు గదులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అబద్ధాలు చెప్పి తిక్కతిక్క చేష్టలు చేసి ఒకసారి విజయాన్ని దూరం చేసుకున్నాం, రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ పార్టీ విజయం సాధించినా పత్తికొండ నియోజకవర్గంలో టీడీపీ పార్టీ జెండానే ఎగురుతుందని జోష్యం చెప్పారు. పత్తికొండ మార్కెట్ యార్డు డైరెక్టర్ మదనంతపురం దేవేంద్ర కార్యక్రమానికి విచ్చేసినప్పటికీ ఆయనను అధికారులు, పార్టీ నేతలు మరిచారు. ప్రొటోకాల్ పాటించలేదని అధికారులను ప్రశ్నించగా, స్టేజ్ పైకి పిలవడానికి మండల టీడీపీ నాయకులు ఆయన పేరు మాకు తెలుపలేదన్నారు. మండలకేంద్రంలో ఇంతపెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తున్నా ఎంపీపీ, మద్దికెర సర్పంచ్ రాకపోవడంతె ఆంతర్యం ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కొండయ్య, వివిధ శాఖల అధికారులు, టీడీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## లోయలోపడిన.. బోలెరో వాహనం

**మహానంది, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మహానంది మండలం నల్లమల అటవీప్రాంతంలోని సర్వనరసింహస్వామి ఆలయ సమీపంలో వరిగడ్డితో వెళ్తున్న బొలెరో వాహనం లోయలోపడినట్లు స్థానికులు తెలిపారు. బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన సద్దాం అనే వ్యక్తి వరిగడ్డి తీసుకొని గిద్దలూరు వెళ్తుండగా ప్రమాదవశాత్తు లోయలోపడినట్లు తెలిసింది.



# కప్పట్రాళ్ల గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుంది

**– ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ – ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ చేతులమీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ**



**దేవకొండ, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త ;** కప్పట్రాళ్ల గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని రాష్ట్ర ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ పేర్కొన్నారు. మండలంలోని కప్పట్రాళ్ల పొదుపు సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన గ్రామజ్యోతి నూతన సంవత్సర–2026 క్యాలెండర్‌ను విజయవాడలోని మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం గ్రామజ్యోతి లోగోను కూడా ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఈగల్ ఐజీ ఆకె రవికృష్ణ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా కప్పట్రాళ్ల గ్రామ ప్రజలతో కలిసి ముందుకు సాగడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. వారి అభివృద్ధిలో తాను భాగస్వామిగా ఉండడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తన ఆకాంక్ష అని, రైతులు సె ట్రీస్ ద్వారా పండ్ల తోటల పెంపకంలో మంచి లాభాలు పొందాలన్నారు. మహిళా సంఘాలు గ్రామంలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సదుపాయాలను వినియోగించుకుని మంచి జీవనోపాధి కార్యక్రమాలు చేపట్టి లబ్ధిదారులు కావాలన్నారు. కప్పట్రాళ్ల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి దేశ విదేశాల్లో స్థిరపడాలని తన కోరిక అని తెలిపారు. గ్రామంలో పాడి పరిశ్రమ అభివృద్ధి చెందాలని, ప్రజలు మద్యానికి బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. అనంతరం ఆకె రవికృష్ణ దంపతులను కప్పట్రాళ్ల గ్రామ ప్రజల తరఫున ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామజ్యోతి అధ్యక్షురాలు వి.జి.భవాని, ప్రోగ్రాం మేనేజర్ బి.నారాయణ, నవోదయ వీఓఏ సరిత, గ్రామజ్యోతి కో ఆర్డినేటర్ చింతమాను రవికుమార్ పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరిని అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యం



**కొత్తపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండలంలో నిరక్షరాస్యతను నిర్మూలించి ప్రతిఒక్కరిని అక్షరాస్యులుగా మార్చడమే అక్షరాంధ్ర లక్ష్యమని కొత్తపల్లె మండల తహశీల్దార్ ఉమరాణి, ఎంపీడివో మేరీలు అనా ్నరు. వారు శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల, చదరం పేట గ్రామాల్లో అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు ప్రభుత్వం అక్షరాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రతిఒక్కరు చదువుకొని వేలిముద్ర లేకుండా సంతకం చేయాలన్నారు. వయసులో సంబంధం లేకుండా ప్రతిఒక్కరిని అక్షరాస్యులుగా మారె ్చందుకు వాలంటీర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. నిరక్షరాస్యులు ప్రతిఒక్కరు ఈఅక్షరాంధ్రను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామి ఏపీవో విమలమ్మ, విఆర్వో చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## కనకాద్రిపల్లెలో ఘనంగా చౌడమ్మ వార్షికోత్సవం

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనకాద్రిపల్లె ఊరిబయట ఉన్న చౌడేశ్వరీ వార్షికోత ్సవం రామయ్య ఆద్వర్యంలో గత రాత్రి ఘనంగా జ్యోతులు నిర్వహించి 54 పొట్టేళ్ళను భక్తులు మొక్కుబడి చెల్లించారు. శనివారం మధ్యాహ్నం భక్తులకు ఘనంగా మాంసాహార అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. చౌడమ్మ వార్షికోత ్సవానికి కర్నూలు, కడప, నంద్యాల, అనంతపురం జిల్లాల నుండి అనేక మంది స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈకార్యక్రమానికి కనకాద్రిపల్లె టీడీపీ నాయకులు విఆర్ లక్ష్మీరెడ్డి, పి వెంకటమల్లారెడ్డి, బుడ్డా ఓబులేసు, లైన్‌మెన్ జయనాయక్, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి కృష్ణప్రియకు ఉత్తమ అవార్డు



**పాములపాడు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** పాములపాడు మండలం చెలిమిల్ల గ్రామపంచాయితీ కార్యదర్శి కృష్ణ ప్రియ అందించిన ఉత్తమ సేవలకు పంచాయితీరాజ్ కమిషనర్ నుండి మెమోరబుల్ సర్టిఫికెట్‌ను డిజిపివో లలితాబాయి, డిఎల్‌పీవో రాంబాబు చేతులమీదుగా అందుకున్నారు. కృష్ణ ప్రియ 2025–26 ఆర్థికసంవత ్సరానికి గ్రామ పంచాయితీలో వందశాతం ఇంటిపన్నులు వసూలు చేసి స్థానిక స్వయం పాలన వ్యవస్థను బలోపేతం చేయడంలో ఆమె చూపిన కృషిని, విధుల పట్ల అంకితభావంతో విధినిర్వహణ చేశారని ఇతర పంచాయితీ కార్యదర్శులు ఈమెను ఆదర్శంగా తీసుకోవాలని డిజీపివో ప్రశంసించారు.

## మైపర్ ఎన్ఎస్ఎస్ వితరణ



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలోని ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అబ్జెక్టివ్ మిర్రర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. దీని యొక్క ప్రాముఖ్యత నాలుగు రోడ్ల కూడలిలో ఇది ఏర్పాటు చేయడం వల్ల అన్నివైపుల నుంచి వాహనాలు వచ్చేది మిర్రర్ ద్వారా కనిపిస్తుంది. దీని వల్ల ప్రమాదాలు నివారించవచ్చు. ముఖ్యంగా మైపర్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఇది కుడా అఫీస్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగపడుతుంది. కళాశాల అకాడమిక్ డైరెక్టర స్టెల్లా సతీష్, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కాసర్ల సురేష్ పాల్గొన్నారు.

## పూజలందుకున్న శ్రీవాసాపుర వెంకటేశ్వరస్వామి



**రుద్రవరం, ఫిబ్రవరి 7. ప్రభాతవార్త:** మండలం కేంద్రం రుద్రవరం–అప్పనపల్లె ప్రధాన రహదారిలో వెలిసిన శ్రీవాసాపురం వెంకటేశ్వరస్వామి శనివారం భక్తులచే ఘనంగా పూజలందుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు వారణాసి గోపిశర్మ, శివయ్యల ఆధ్వర్యంలో భక్తులు, కుంకుమార్చన, ధూప దీప నైవేద్యాలతో ప్రత్యేకమైన పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఇక్కడ వెలసిన శ్రీవాసాపుర వెంకటేశ్వరస్వామి శ్రీమానస సరోవర లింగేశ్వరస్వాములు భక్తులు కోరిన కోర్కెలు కొంగుబంగారమై ధీవిస్తారని అపారమైన నమ్మకంతో కర్నూలు, నంద్యాల, ప్రకాశం, కడప, పలు జిల్లాల నుండి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి స్వామివారిని తమ కోర్కెలను తీర్చిమని మ్రొక్కుకున్నారు. దర్శినార్థమైన వచ్చిన భక్తాదులందరికి ఆలయ నిర్వాహకులు సింగతల మధుసూధన్‌రెడ్డి, ఎల్వి రంగనాయకులు శెట్టి, ట్రెజరీ కానాల నరసింహులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నభోజన వసతి ఏర్పాటు చేశారు.

## బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే కేసులు తప్పవు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** బాల్యవివాహాలను ప్రోత్సహిస్తే వారిపై కేసులు నమోదు అవుతాయని అంగన్‌వాడీటీచర్లు తెలిపారు. వెల్దుర్తి పట్టణంలోని 1వ సచివాలయం పరిధిలో శనివారం ఐసిడిఎస్ వెల్దుర్తి ప్రాజెక్టు సిడిపిఓ లూక్ ఆధ్వర్యంలో పట్టణంలోని 12 అంగన్‌వాడ కేంద్రాలలో పనిచేస్తున్న అంగన్‌వాడీటీచర్లు ప్రజలకు అవగాహన కల్పించారు. బాల్యవివాహాల చట్టాల గురించి వారు వివరించారు. వెల్దుర్తి విఆర్ఓ ఉమ్మన్న గ్రామ ప్రజలతో మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండకుండానే వివాహాలు చేయరాదన్నారు. అట్టివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. పట్టణంలోని 12 అంగన్‌వాడీకేంద్రాల అంగన్‌వాడీటీచర్లు, సిబ్బంది, ఎంఎస్‌కె షాహీనాబేగం తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మగుండంలో నీటి మోటర్‌కు రూ.1లక్ష విరాళం

**– సంఘసేవకులు, వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్ రూ.1లక్ష రుపాయల విరాళం..**



**వెలు ్దర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రానున్న మహాశివరాత్రిని పురస్కరించుకొని బ్రహ్మగుండం పుణ్యక్షేత్రంలో భక్తుల సౌకర్యంకై నీటి మోటర్, పైపులైన్‌కు వెల్దుర్తికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు రామమూర్తి కుమారులు సంఘసేవకులు, వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్ రూ.1లక్ష రుపాయల నగదును విరాళంగా అందించారు. ఉత్సవాల ప్రత్యేక అధికారి హనుమంతరావు, ఆలయ ఇఓ ఆంజనేయులు ఆ విరాళంతో కామేశ్వరిసహిత బ్రహ్మేశ్వరస్వామి ఆలయంలోనికి పైపులైన్ వేయించి గర్భగుడిలో అభిషేకాలకు, కొనేటివరకు కొనసాగించారు. కొత్త బోరు మోటర్‌ను, నీటి నిల్వ ట్యాంకులు2, కొళాయిలను ఏర్పాటుచేశారు. వీటిని దాత ప్రశాంత్‌కుమార్, మాజీ బ్రహ్మగుండం ఛైర్మెన్, గ్రామపెద్దలు బొమ్మనపెద్దిరెడ్డి, ఉత్సవాల స్పెషల్‌ఆఫీసర్ హనుమంతరావు, ఇఓ ఆంజనేయులుతో కలిసి ప్రారంభించారు. దాత ప్రశాంత్‌కుమార్‌ను ఆలయ అధికారులు సన్మానించారు.

## ఉప మండలాధికారికి ప్రశంస పత్రం



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో మండల అభివృద్ధి కార్యాలయంలో పనిచేస్తున్న ఉప మండల అధికారి చంద్ర మౌళీశ్వరగౌడ్‌కు నంద్యాల జిల్లా అడిషనల్ కమిషనర్ జిల్లా గ్రామపంచాయితీ అధికారి మౌళీశ్వర్‌గౌడ్‌కు ప్రశంసపత్రం అందజేశారు. వివరాలకేళ్లితే నంద్యాల జిల్లాలో పన్నులు, పనితర విషయంలో కొలిమిగుండ్ల మండలం మొదటిస్థానంలో నిలిపినందుకు ఉప మండల అధికారికి ప్రశంసపత్రం అందించినట్లు ఈ ప్రశంస పత్రం అందుకున్నందుకు మండల అభివృద్ధి అదికారి దస్తగిరిబాబు కార్యాలయ సిబ్బంది మరియు పంచాయితీ కార్యదర్శులు చంద్రమౌళీశ్వర్‌గౌడ్‌న అభినందించారు.

## విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకథను వెలికితీసేదే సైన్స్

**: పలువురిని ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన**



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** విద్యార్థిని విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికితీసేది సైన్స్ అని మదర్‌థెరిసా పాఠశాల కరస్పాండెంట్ ఫ్రాన్సిస్ అన్నారు. ఈమేరకు మండల పరిధిలోని సోమయాజులపల్లె గ్రామంలో మదర్‌థెరిసా పాఠశాల యందు కరస్పాండెంట్ ఫ్రాన్సిస్ అధ్యక్షతన సైన్సు విద్యా విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో దాదాపు 150 మంది విద్యార్థిని విద్యార్థులు పలు అంశాలపై సందర్శనకు వచ్చిన ప్రజలకు తల్లిదండ్రులకు వివరించారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలపై సిగ్నల్ లైట్స్ ప్రాముఖ్యత, వాతావరణ కాలుష్యం తదితర అంశాలు పలువురిని ఆకట్టుకున్నాయి. గ్రామీణ ప్రాంతంలో అతితక్కువ ఫీజులతో పేద మధ్య తరగతి విద్యార్థులకు విద్యను అభ్యసించడానికి అర్హత అనుభవం కలిగిన ఉపాధ్యాయులచే విద్యాబోధన చేస్తు గ్రామీణ ప్రాంతాల్లో విద్యా వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యంగా పాఠశాలను ఏర్పాటు చేసినట్లు కరస్పాండెంట్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను వందల సంఖ్యలో తల్లిదండ్రులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఎంతో అసక్తికరంగా పిల్లలు చెప్పెవిషయాలను శ్రద్దగా తిలకించారు. మన పిల్లల్లో కూడ ఇంత టాలెంట్ ఉందా అంటూ తల్లిదండ్రులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ పిల్లలు ఎంతో చక్కగా పలు అంశాలపై వివరిస్తున్న విధానం పట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. తమ పిల్లల విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న పాఠశాల యజమాన్యానికి బోధన సిబ్బందికి అభినందనలు తెలిపారు.

## అడవి బిడ్డల గొంతులో ఆంగ్ల పదాలు



**బండిఆత్మకూరు. ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలో జనావాసాలకు దూరంగా నల్లమల అటవీ ప్రాంతంలో మూడు చెంచుగూడెంలు ఉన్నాయి. ఈగూడెంలలో 1, 2 తరగతులకు మాత్రమే ప్రాథమిక పాఠశాలలున్నాయి. ఆపై తరగతులు చదవాలంటే బయటకు వెళ్లాలి. అలా వెళ్లలేక విద్యకు దూరమై నివసిస్తున్న చెంచుల కుటుంబాల్లో మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు నేనున్నాంటు మదర్‌థెరిసా పాఠశాల కరస్పాండెంట ఫ్రాన్సిస్ ఒక అడుగు ముందుకు వేశారు. నేమళ్లకుంట చెంచుగూడెం నుండి దాదాపు 22 మంది విద్యార్థిని విద్యార్థులకు 3 నుంచి 7వ తరగతి వరకు ఉచితంగా వాహన సౌకర ్యం కల్పించి ఉచితంగా విద్యను అందిస్తున్నారు. శనివారం నిర్వహించిన సైన్స్ విజ్ఞాన ప్రదర్శనలో ఏవరి ముందు నోరు మెదపని అడవి బిడ్డల గొంతు నుండి ఇంగ్లీషు పదాలు వస్తున్నాయంటే అద్భుతమని పలువురు సంతోషం వ్యక్తం చేశారు. గిరిపుత్రుల విద్యాభివృద్ధికి కృషిచేస్తున్న కరస్పాడెంట్ ఫ్రాన్సిస్‌కు బోధన సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. చక్కటి యూనిఫాంతో రోడ్డు భద్రత నియమాలు సిగ్నల్ లైట్స్ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల పట్ల ఇంగ్లీషులో దారళంగా వివరిస్తున్న అడవి బిడ్డలను చూసి అందరు ఆనందపడ్డారు. నంద్యాల జిల్లాలోనే థెరిసా పాఠశాల యజమాన్యం తీసుకున్న నిర్ణయం చాల గొప్పది.

## విద్యార్థులకు ఉచిత కంటి అద్దాలు పంపిణి



**కొత్తపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విద్యతో పాటు ఆరోగ్యానికి కూడ ప్రాధాన్యత కల్పిస్తుందని ఆత్మకూరు కంటి వైద్యులు షేక్షావలి అన్నారు. ఆయన శనివారం మండలంలోని జిల్లా అంధత్వ నివారణ సంఘం ద్వారా కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థులకు కొత్తపల్లె జిల్లా పరిషత్ పాఠశాలలో 14 మంది విద్యార్థులకు, గువ్వలకకుంట్ల జిల్లా పరిషత్ పాఠశాలలో 9 మందికి కంటివైద్యపరీక్షలు చేసి ఉచితంగా కంటి అద్దాలు పంపిణి చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు స్మార్ట్ ఫోనులు నిరంతరం ఉపయోగిస్తున్నారని వాటికి దూరంగా ఉండాలనా ్నరు. విద్యార్థులు రోజువారి ఆహారంలో పోషక విలువలు మెండుగా ఉన్నవాటిని తీసుకోవాలన్నారు. కళ్ళను జాగ్రత్తగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో కస్తూరిబా గాంధీ ప్రిన్సిపాల్ కృష్ణాబాయి, కొత్తపల్లి జిల్లా పరిషత్ హెచ్‌ఎం వెంకటరమణ, గువ్వల కుంట్ల పాఠశాల హెచ్‌ఎం ఉశేనయ్య, సిహెచ్‌ఓ శైలజా, అయా సిబ్బంది పాల్గొన్నారు.

## సర్వేను త్వరగా పూర్తిచేయాలి



**కొత్తపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ప్రభుత్వం నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే త్వరగా పూర్తిచేయాలని తహశీల్దార్ ఉమా రాణి, ఎంపీడివో మేరీలు అన్నారు. వారు శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల, చదరం పేట గ్రామాల్లో జరుగుతున ్న ఏకీకృత ఫ్యామిలి సర్వేను తనిఖీచేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి సకాలంలో మెరుగైన సేవలు అందించడానికి ఈసర్వే ఉపయోగపడుతుందన్నారు. మండలంలో 10264 కుటుంబాలుండగా 6271 పూర్తి అయ్యాయన్నారు. ఇప్పటికి 65 శాతం పూర్తి అయిందన్నారు. సచివాయ సిబ ్బంది సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అన్నిగ్రామాల సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో విమలమ్మ, విఆర్వో చంద్రశేఖర్, పలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిరపపంట సాగుకు అనువైన సమయంలో నాటుకోవాలి

**వెల్దుర్తి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

మిరపపంట సాగుకు అనువైన సమయంలోనే నాటుకోవాలని శాస్త్రవేత్త డాక్టర్.కె.రాఘవేం ద్ర రైతులకు సూచించారు. మండల వ్యవసాయాధికారి(ఏఓ)అక్బర్‌బాష అధ్యక్షతన రామళ్లకోటలో శనివారం రైతులతో శాస్త్రవేత్తల ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసయా సాంకేతిక యాజమాన్యసంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. మిరపపంట సాగులో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు, రసం పీల్చే పురుగుల విషయాలు, వైరస్ తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. పంటలు పూర్తయిన తర్వాత ప్రతి రైతు లోతుదుక్కులు చేసుకోవాలని కోరారు. వేరుశనగపంటకు పూత దశలో ఎకరానికి 200 కేజీల చొప్పున జిప్సం వేయడం వల్ల గింజలోని నూనె శాతం పెరిగి పంట దిగుబడి గణనీయంగా పెరుగుతుందన్నారు. రైతులు పంట మార్పిడి పద్దతి తప్పని సరిగా అవలంబించాలన్నారు. ఈ కార ్యక్రమంలో ఏఓ అక్బర్‌బాష, శాస్త్రవేత్త డాక ్టర్.కె.రాఘవేం ద్ర, ఉద్యానవన అధికారి సురేష్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు అజయ్‌భార్గవ్, సంధ్యారాణి, ఉదయ్, రైతుసేవాకేంద్రం సిబ్బంది తనూజ, రైతులు పాల్గొన్నారు.



## ఉత్తమ కంటి డాక్టర్‌గా చిరంజీవి

**: ఏడాది లో 411 కంటి ఆపరేషన్లు రాష్ట్రంలో అత్యధిక ఆపరేషన్లు చేసిన ఘనత చిరంజీవి సొంతం**



**ఎమ్మిగనూరు క్రైం , ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి వైద్యులు గా పని చేస్తున్న పి చిరంజీవి ఎంఎస్, అప్తల్ రాష్ట్రంలోనే ఉత్తమ డాక్టర్ గా పేరు తెచ్చుకున్నారు. 2025 ఏడాది కు గాను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి లో 411 కంటి ఆపరేషన్లు చేసి రికార్డు సృష్టించారు. ఇది ఒక గొప్ప పరిణామంగా భావించవచ్చు. ఇలాంటి వైద్యులు సేవలు ఎమ్మిగనూరు ప్రజలకు ఎంతో అవసరం. 2026 జనవరి 1 వ తేదీన కంటి డాక్టర్ పి చిరంజీవి ను బెస్ట్ డాక్టర్ గా గుర్తిస్తూ రాష్ట్ర హెల్త్ మెడికల్ అండ్ మెడికల్ హెల్త్ సెకండరీ డైరెక్టర్ కేవిఎన్ చక్రధర్ బాబు ( ఐఎఎస్) లేఖ పంపారు. చిరంజీవి బెస్ట్ డాక్టర్ గా గుర్తించి ప్రశంస పత్రం పంపారు. నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం ఇస్కాల గ్రామానికి చెందిన డాక్టర్ పి చిరంజీవి మొదటి మొదటిగా 2020 లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి లో ఉద్యోగం లో చేరారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రజలకు మెరుగైన కంటి వైద్య సేవలు అందిస్తున్నారు. ఉద్యోగంలో చేరినప్పటి నుండి ఇప్పటి వరకు 5 ఏళ్లలో దాదాపు 2 వేల కంటి ఆపరేషన్లు చేశారు. ఉత్తమ డాక్టర్ గా ఎంపికైన చిరంజీవి ను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డేంట్ డాక్టర్ ఆది నాగేష్ తో ఇతర వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషన్, లు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పాట

**: కె.శ్రీనివాస్‌వెంకటకృష్ణ నీలమెరుపు ఆవిష్కరణ**



**కర్నూలు సీటీ, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమాన్ని పాట నడిపితే రాయలసీమ వెనుకబాటుతనాన్ని కథలు నడుపుతున్నాయని ప్రముఖ ప్రగతిశీల కవి కె.శ్రీనివాస్ అన్నారు. కథా సమయం ఆధ్వర్యంలో శనివారం రాత్రి నగరంలోని టీజీవీ కళాక్షేత్రంలో జి వెంకటకృష్ణ రాసిన నీలమెరుపు కథసంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. సభకు రాయలసీమ గౌరవ సంపాదకులు మారుతి పౌరోహితం సభాధ్యక్షులుగా వ్యవహరించగా పుస్తకాన్ని రాయలసీమ విశ్వ విద్యాలయం తెలుగు ఆచార్యులు డా.జి.అరుణ ఆవిష్కరించారు. సభలో ఆయన మాట్లాడుతూ రాయలసీమ లో మారుతున్న వాస్తవికతలను గుర్తించి కథలు రాయడం జి వెంకటకృష్ణ దార్శనికత కు నిదర్శనం. జి వెంకటకృష్ణ కథల్లో కొకు శైలి కనబడుతుందన్నారు. మార్పును గమనించి గమనంలో ఉంచుకొని సాహిత్య సృజన చేయడం గొప్ప విషయమన్నారు. సభలో ప్రచురణ కర్త దివ్య, రాయలసీమ ఉద్యమకారులు బొజ్జా దశరథరామిరెడ్డి, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్షులు కురాడి చంద్రశేఖర కల్కూర, కవులు ఎస్డీవి అజీజ్, జంధ్యాల రఘుబాబు, చౌశా, సుభాషిణి, హరికిషన్, ఆవుల చక్రపాణి యాదవ్, విజయులు తనగల, ఇనాయతుల్లా, ముద్రికా భాస్కర్, కళ్యాణదుర్గం స్వర్ణలత తదితరులు హాజరయ్యారు. సభకు కవి కెంగార మోహన్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

## అనామక కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**– మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున**



**మంత్రాలయం, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు అనామక కాల్స్ (అపరిచిత వ్యక్తుల వద్ద నుంచి వచ్చే) పట్ల అప్రమత్తంగా ఉండాలని మంత్రాలయం ఎస్ఐ మల్లికార్జున అన్నారు. శనివారం మంత్రాలయం పోలీస్‌స్టేషన్ పరిధిలోని వగరూరు గ్రామంలో ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మహిళలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. ఆన్‌లైన్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామంలో ఎవరు కూడా ఘర్షణకు వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగారెడ్డి, అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాలికల చదువు దేశానికే వెలుగు



**చాగలమర్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** బాలికల చదువు దేశానికి వెలుగు అవుతుందని ఆళ్లగడ్డ రూరల్ సిఐ బివి రమణ పేర్కొన్నారు. శనివారం స్థానిక కస్తూరిబా గురుకుల పాఠశాలలో శక్తియాప్ బాలికల హక్కులు తదితర అంశాలపై అవగాహన సదసు నిర్వహించారు. ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి చట్టాలపై అవగాహన ఉండాలన్నారు. పాఠశాలలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు చేస్తామని సమస్యలుంటే పెట్టెలో రాసి వేయాలన్నారు. అలాగే ర్యాగింగ్ చట్టం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ బాల్యవివాహాలు తదితర చట్టం, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైం, పిల్లలపై జరుగుతున్న నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్ఐ రాజారెడ్డి, ప్రిన్సిపాల్ స్వప్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యాంజలి 2.0లో ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరం

**కొత్తపల్లె, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** విద్యాంజలి 2.0 ప్రతిఒక్కరి భాగస్వామ్యం అవసరమని ఎంఈవో నాగరాజు, ఇనాయతుల్లాలు అనా ్నరు. వారు శనివారం కొత్లపల్లి జడ్పీహైస్కూల్‌లో విద్యాంజలి 2.0 ఒకరోజు కార్య క్రమంపై ప్రధానోపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు విద్యాంజలి ముఖ్య ఉద్దేశమన్నారు. ఈపథకం ద్వాాఆ పాఠశాలకు అవసరమైన వసతులను దాతల నుంచి సేవా కార్యక్రమాల రూపంలో ఏర్పాటు విద్యార్థుల భవిష్యత్తును, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పన ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొనా ్నరు. దాతలు పాఠశాలకు సహకారం అందించి విద్యార్థల భవిష ్యత్తుకు బాటలు వేయాలనా ్నరు. ఈకార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ అబ్రహం , హెచ్‌ఎంలు, స్కూల్ చైర్మన్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలల అభివృద్ధిలో సమాజం భాగస్వామ్యం కావాలి



**చాగలమర్రి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల అభివద్ధికి సమాజం భాగస్వామ్యం చేయడమే విద్యాంజలి 2.0 లక్ష్యం మండల విద్యాధికారి–2 నయాంతుల్లా తెలిపారు. శనివారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన ్నత పాఠశాలలో మండలంలోని ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల హెచ్‌ఎంలు విద్యాకమిటీ చైర్మన్లతో సమావేశంనిర్వహించారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన ఈ పతకం ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామాల పెద్దలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వపు విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు దాతల విరాళాలతో పాఠశాలలు అభివృద్ధి చేయాలన్నారు. ఆ పాఠశాలల అభివృద్ధి చెందినప్పుడే విద్యార్థులు చేరేందుకు మక్కువ చూపుతారన్నారు. ఈకార్యక్రమంలో వివిధ పాఠశాలల హెచ్‌ఎంలు, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొ ్గన్నారు.

## ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి

**– మంత్రి నారా లోకేష్‌ను కోరిన ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్**



**ఆదోనిటౌన్, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త;** ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త రామాంజనేయులు కోరారు. శనివారం విజయవాడ మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన శిక్షణ తరగతుల్లో ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బెస్త రామాంజనేయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి శిక్షణ ఇచ్చేందుకు మంత్రి నారా లోకేష్ వచ్చారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను గాడిలో పడుతున్నాయని, గతం వైసీపీ పాలనలో వ్యవస్థలను నిర్వీర్యం చేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని పీకల్లోతు అప్పుల ఊబిలో ఉంచి రాష్ట్రాన్ని దివాళా తీశారన్నారు. విద్య నుంచి ప్రభుత్వ శాఖల వరకు ప్రతీది అస్తవ్యస్తం చేశారని, రాష్ట్రాన్ని రావణకాష్టం చేసి అనేక కంపెనీలను మూతపడేలా చేశారని, అనేక కంపెనీలు పక్క రాష్ట్రాలకు వెళ్లిపోయేలా దౌర్జన్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 16 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేశారన్నారు. పెట్టుబడులు రావడంతో ఎంఈఓయూ చేశామని, తద్వారా 20 లక్షల ఉద్యోగాల స్థానకు కృషష చేశమని చెప్పారు. గ్రామస్థాయితో టీడీపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆదోని నియోజకవర్గ అభివృద్ధికి నిధులు మంజూరు చేసి సహకారం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ఏపీ బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ తెలిపారు.

# అమానుషంగా ప్రవర్తించిన ఎస్సైని సస్పెండ్ చేయాలి..

: ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాజీవ్‌ను చొక్కా పట్టుకొని ఈడుచుకెళ్లే అధికారం రూరల్ ఎస్సై శ్రీనివాసులకు ఎవరు ఇచ్చారు.. : రాజీవ్ పట్ల ఎస్ఐ ప్రవర్తన పోలీస్ వ్యవస్థకు మాయని మచ్చ..
: బి.గిడ్డయ్య.. సిపిఐ జిల్లా కార్యదర్శి,




**కర్నూలు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త ప్రతినిధి :** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరు నియోజకవర్గం కలగొట్ల గ్రామంలో పర్యటన సందర్భంగా ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకుల పట్ల ఎమ్మిగనూరు రూరల్ ఎస్సై శ్రీనివాసులు ప్రవర్తించిన తీరు బాధాకరమని, ఎస్సై పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక సి.ఆర్.భవన్ లో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కే.జగన్నాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రామకృష్ణారెడ్డి కే. శ్రీనివాసులు, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి శి.శ్రావణి, నగర కార్యదర్శి భారతి లతో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా యువజన విద్యార్థి సంఘాల నాయకుల పట్ల పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని, పిపిపి విధానం ద్వారా మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణ ఆపాలని, ప్రతి సంవత్సరం జనవరి నెల లో జాబు క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతి పత్రం ఇవ్వడానికి అవకాశం ఇవ్వకుండా, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాజీవ్ ను ఇంటిలో నుండి చొక్కా పట్టుకొని వీధులలో ఈడ్చుకెళ్లే అధికారం రూరల్ ఎస్సై శ్రీనివాసులకు ఎవరు ఇచ్చారని, పోలీసు వ్యవస్థ మీద ఇలాంటి అధికారుల ప్రవర్తన వల్ల పోలీసు వ్యవస్థ పై ప్రజలకు నమ్మకం పోతున్నదని, ఎస్సై శ్రీనివాసులు ఉద్యోగం అంటే అధికార పార్టీ చెప్పినట్లు పనిచేయడం అనే విధంగా పోలీస్ మ్యానువలను మార్చుకున్నాడని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు రాజీవ్ పట్ల ఎమ్మిగనూరు రూరల్ ఎస్సై శ్రీనివాసులు ప్రవర్తన అమానవీయంగా ఉందని రౌడీలు, గుండాలు అసాంఘిక శక్తుల పట్ల వెతక వైఖరి అవలంబిస్తూ, ప్రజలు, సమాజం పట్ల అభివృద్ధి పట్ల ప్రశ్నించే వారిపై దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదని, ఈ సంఘటనపై జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులు విచారణ జరిపి తక్షణం రూరల్ ఎస్సై శ్రీనివాసులు ను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## ఆంధ్ర ప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధక్షులుగా టి.మద్దులేటి నియామకం



**కర్నూల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా టీ మద్దులేటి నీయమితులయ్యారు. ఈ మేరకు మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పీ.ఢిల్లీ బాబు రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సీనియర్ జర్నలిస్టు మద్దులేటి గత 30 ఏళ్లుగా జర్నలిస్టుగా వివిధ ప్రముఖ దినపత్రికలో, వివిధ హోదాల్లో పనిచేశారు. అలాగే వివిధ జర్నలిస్టు సంఘాల్లో జిల్లా రాష్ట్ర స్థాయి పదవుల్లో కీలక భూమిక పోషించారు. అక్రిడియేషన్ కమిటీ సభ్యులుగా జిల్లా స్థాయిలో నియామకమయ్యారు. దాదాపుగా 30 సంవత్సరాలుగా ఈ పదవులు చేపట్టిన ఆయన జర్నలిస్టులకు అండగా నిలిచారు. అలాగే టెలికాం డిపార్ట్మెంట్ సభ్యుగా కూడా పనిచేశారు ఈ అనుభవాల దృశ్య ఏపీ మీడియా ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ ఆయనను రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవి రావడం పట్ల జర్నలిస్టులు జర్నలిస్ట్ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. టీ మద్దిలేటి మాట్లాడుతూ తనకు ఈ పదవి బాధ్యతలను పెంచిందన్నారు. ఈ అవకాశం ఇచ్చిన ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఢిల్లీ బాబు రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తనపై ఎంతో నమ్మకం ఉంచి ఈ పదవి ఇవ్వడాన్ని అదృష్టంగా భావించారు. రాష్ట్రంలో ఏపీ ఎంఎఫ్ బలోపేతనకి అవర్యాల కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

## సమస్యలపై అధికారులను కలిసిన కమిషన్ వ్యాపారస్తులు



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 7, పభాతవార్త :** కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గోల్కొండ అజ్మత్ బీ మరియు కార్యదర్శి ఆర్. జయలక్ష్మి లను కర్నూలు కమిషన్ మండి మర్చంట్ అసోసియేషన్ వారు మర్యాద పూర్వకంగా కలిశారు. కమిషన్ వ్యాపారస్తులు మాట్లాడుతూ, ప్రస్తుతం కర్నూలు వ్యవసాయ మార్కెట్ యార్డుకు భారీగా రైతుల సరుకులు చేరుతున్నాయని, దీనివల్ల మార్కెట్ యార్డులో సరుకుల కోత, కొనుగోలుఅమ్మకాలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా స్థలం కొరత కారణంగా రైతులు, వ్యాపారస్తులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంగా మార్కెట్ యార్డు పక్కనే నిరుపయోగంగా ఉన్న పోలీస్ క్వార్టర్స్‌ను మార్కెట్ యార్డులో కలుపుకునే విషయమై కర్నూలు మంత్రి టీజీ భరత్ తో సంప్రదించి చర్యలు తీసుకోవాలని వారు అజిత్ ద్వారా విన్నవించారు. అలా చేస్తే మార్కెట్ యార్డు మరింత విస్తరించి, రైతులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని, వ్యాపార లావాదేవీలు సజావుగా సాగుతాయని తెలిపారు. రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ అంశంపై సానుకూలంగా స్పందించి సహకరించాలని కమిషన్ మండి మర్చంట్ అసోసియేషన్ నాయకులు చైర్మన్ మరియు కార్యదర్శి ను కోరారు.

## టెంకాయలు దొంగలను అరెస్ట్ చేయండి



**డోన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** డోన్ మండల పరిధిలోని గుమ్మకొండ గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు రామ్మోహన్ రెడ్డి అనే రైతు పొలంలో రాత్రి టెంకాయలను దొంగలించకపోయినట్లు బాధితుడు శనివారం డోన్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా స్పందించిన ఎస్ఐ మమత వెంటనే గుమ్మకొండ గ్రామానికి వెళ్లి రైతు పొలం వెళ్లి టెంకాయలను దొంగలించిన ప్రదేశాన్ని పరిశీలించి రైతు రామ్మోహన్ రెడ్డి పిలిచి మీకు ఎవరి పైన అనుమానం ఏమైనా ఉందా విచారించి గ్రామంలో ఉన్న ముగ్గురు అనుమానితులను గుర్తించినట్లు తెలిసింది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మమత తెలిపారు ఆమె వెంట ఏఎస్ఐ గోపాల్ పోలీసులు పాల్గొన్నారు.

## శ్రేయో గ్రూపు సంస్థ భూములను సర్వే చేయించిన సిఐడి అధికారులు



**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని పారుమంచాల గ్రామ పొలిమేరలోని శ్రేయోగ్రూపుకు చెందిన 51.56 ఎకరాల భూమిని సిఐడి డిఎస్పీ రవికుమార్ కుమార్, సిఐ వెంకటరెడ్డి సమక్షం లో శనివారం రెవెన్యూ అధికారులు సర్వే చేయిం చారు. తక్కువ ధరకు ఇళ్లు,స్థలాలు, రూ.1000 చెల్లిస్తే రూ. 10 వేలు రుణం ఇస్తామని నమ్మబలికి ఉమ్మడి కర్నూలు జిల్లాలో శ్రేయో గ్రూపు సంస్థ 8,128 మంది రైతులకు రూ.206 కోట్లు కుచ్చుటోపి పెట్టి బోర్డు తిప్పేసిన విషయం తెలిసిందే. దీంతో లబ్దిదారులు లబ్బోదిబో అంటూ పోలీసు అధికారులను ఆశ్రయించడంతో శ్రేయో గ్రూపు సంస్థకు చెందిన హేమంతరావ్, సంగీతరాయ్‌లపై కేసు నమోదు చేయడంతో ప్రభుత్వం ఈ కేసును సిఐడి అధికారులు అప్పజెప్పడం జరిగింది. దీంతో సిఐడి అధికారులు పారుమంచాల గ్రామంలోని వారికి చెందిన 3.12 కోట్ల విలువైన భూములను కోర్టు అనుమతితో జప్తుకు ఉత్తర్వులు పొందారు. ఈ భూముల సర్వేను తహశీల్థార్ చంద్రశేఖర్ నాయక్ పరిశీలించారు. ఈ భూములకు సరిహద్దులు ఏర్పాటు చేసి సర్వే నివేధికను సిఐడి అధికారులు కోర్టుకు సమర్పిస్తారని తహశీల్థార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ మౌల భాష, సర్వేర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన తైక్వాండో బెల్టు పోటీలు



**నంద్యాల, పిబ్రవరి 7,ప్రభాతవార్తప్రతినిధి**
క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు ఆత్మసైర్యం కలిగి ఉండాలని అదాయ పన్నుల శాఖ అదికారి రమణరావుఅన్నారు, శనివారము కర్నూలు జిల్లా తైక్వాండో అసోషియేషనన అద్వర్యంలో నంద్యాల రామకృష్ణ డిగ్రీ కాలేజిలో స్వామి వివేకానందఅడిటోరియంలో బెల్డ్‌గ్రేడింగన పరీఓ పోటీల్లోనిర్వహించారు. ఈ పోటీలకు 140మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ పోటీలు కర్నూలు జిల్లా మాజీ ఓలంపిక్‌చైర్మన్ డాక్టరు రవికృష్ణ అద్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈసందర్బముగా అదాయ పన్నుల అదికారి రమణరావు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో అత్మసొర్యము శారీరక దారుడ్యం మానసిక వికాపము క్రమశిక్షణ ఏకాగ్రతలను ఇనుమడింప చేస్తాయన్నారు. డాక్టరు రవికృష్ణ మాట్లాడుతూతైక్వాండో ఒలంపిక్‌లో గుర్తింపు పొందిన క్రీడ అని అన్నారు.

## ఉత్తమ డిప్యూటీ ఎంపీడీఓగా విజయలక్ష్మి



**మద్దికెర, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మద్దికెరలో డిప్యూటీ ఎంపీడీఓగా విధులు నిర్వహిస్తున్న విజయలక్ష్మి ఉత్తమ డిప్యూటీ ఎంపీడీఓగా ఎంపికవడంతో కర్నూలులో శనివారం డీపీఓ భాస్కర్ చేతులమీదుగా ప్రశంసా పత్రం అందించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలోనే తెలియజేసే ఉత్తమ ఫలితాలు రావడంతో తనను ఎంపిక చేయడం జరిగిందన్నారు. మద్దికెర ఎంపీడీఓ సిబ్బంది, మండల పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది పలువురు ఆమెను ప్రశంసించారు.

## మత్య సంపదతో దేశానికి, రైతులకు అదిక ఆదాయం



**క్రిష్ణగిరి, ఫిభ్రవరి 7, ప్రభాతవార్త :** :మత్య సంపద పెరిగితే దేశానికి రైతులకు ఆదాయ వనరుగా ఉంటుందని మత్యశాఖ అధి కారులు,మండల టి.డి.పి నాయకులు పత్తికొండ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆలంకొండ నబి సాహెబ్,మండల సీనియర్ టి.డి.పి నాయకులు కటారుకొండ మర్రిశ్రీరాములు,కార్యదర్శి మాదపురం గురుస్వామి అన్నారు.శనివారం రోజు క్రిష్ణగిరి మండల పరిదిలోని పెనుమాడ చెరువు.కంభాలపాడు చెరువులలో చేపపిల్లలను వదిలారు.చేపపిల్లల పెంపకంతో రైతులకు ఆదాయం కలుగడంతో పాటు దేశానికి కూడ ఆదాయం పెరుగుతుందన్నారు.విదేశాలకు మార్కెట్ చేయడం వలన ఆదాయం చేకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీకి చెందిన రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మా రమాబాయి జయంతి వేడుకలు



**హొళగుంద, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త;** తన కడుపున పుట్టిన బిడ్డల క్షేమం కంటే ఈ దేశంలోని కోట్లాది మంది పీడిత ప్రజల విముక్తి ముఖ్యమని భావించిన త్యాగమూర్తి రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సతీమణి రమాబాయి అని తెలుగు యువత మాజీ రాష్ట్ర కార్యదర్శి చిన్నహ్యాట శేషగిరి, టీడీపీ మండల కన్వీనర్ తిప్పయ్య, ఉషోదయ గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాక అధ్యక్షులు సి.హెచ్.నాగరాజు గుర్తు చేశారు. శనివారం 128వ జయంతిని పురస్కరించుకుని స్థానిక పెట్రోల్ బంకులో ఉద్దేశించి వారు మాట్లాడారు. మాతా రమాబాయిని చరిత్ర సింబల్ ఆఫ్ శాక్రిఫైస్‌గా గుర్తు పెట్టుకుంటుందని, ఆమె చేసిన త్యాగాల కారణంగా డా.బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావిగా అవతరించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దళిత యువ నాయకులు సి.హెచ్.అశోక్, మల్లికార్జున, హనుమంతు(జార్జ్), మహాదేవ, వరాల వీరేష్, భాస్కర్, అరుణ్, కోగిలతోట వీరేష్, హనుమంతు, మృత్యుంజయ, దేవేంద్ర, డ్రైవర్ మల్లికార్జున, కన్నుముచ్చు వీరేష్, లాల్‌సాబ్, అరుణ , శివ, తదితర దళిత సంఘం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో మౌలిక వసతుల అవసరతను గుర్తించండి

- ఎంఈఓ రాఘన్న




**మంత్రాలయం, ఫిబ్రవరి 07, ప్రభాతవార్త;** మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనను హెచ్ఎంలు గుర్తించాలని మండల విద్యాధికారి (ఎంఈఓ) రాఘన్న అన్నారు. శనివారం మంత్రాలయంలో విద్యాంజలి 2.0 కార్యక్రమంపై హెచ్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 15 ఉన్నత పాఠశాలలు, 36 ప్రాథమిక పాఠశాలలు, 3 యూపీ పాఠశాలలు ఉన్నాయన్నారు. కావునా అన్ని పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సౌకర్యం, మరుగుదొడ్లు, కంప్యూటర్‌లు తదితర మౌలిక వసతుల అవసరతను గుర్తించి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి శిక్షణ పొందిన హెచ్ఎంలు భోజరాజు, రామ్మోహన్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఎంఈఓ నాగభూషణం, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, సీఆర్‌పీలు నరసన్నగౌడ్, బంగారప్ప, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



**ఆదోనిలీగల్, పిబ్రవరి 07, ప్రభాతవార్త;** లేబర్ కోడ్స్‌కు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కె.అజయ్‌బాబు, సీఐటీయూ సీనియర్ నాయకులు వీరన్న, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి జి.వెంకప్ప పిలుపునిచ్చారు. శనివారం ఆదోని పట్టణంలోని మున్సిపల్ ఆవరణలో కార్మిక సంఘాల ఆధ్వర్యంలో పోస్టర్లు, బుక్‌లెట్స్ విడుదల చేశరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగనన్‌ఆడీ, ఆశావర్కర్లు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్లందరికీ కనీస వేతనం రూ.30 వేలు చెల్లించాలన్నారు. రవాణా రంగం, హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. అసంఘటితరంగ కార్మికులకు జీవిత భద్రత కల్పించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రైవేట్ పెట్టుబడుల ఉపసంహరణను ఆపాలన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో ప్రైవేటీకరనను ఆపాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డును పున:రుద్ధరించాలన్నారు. ఈనెల 12న చేపట్టే దేశవ్యాప్త సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు పి.ఎస్.గోపాల్, తిప్పన్న, లక్ష్మన్న, ఏఐటీయూసీ నాయకులు భీమేష్, మండల కార్యదర్శి రాజు, గంగన్న, రైతు కూలీ సంఘ నాయకులు మల్లికార్జున, వైఎస్సార్‌టీయూ నాయకులు ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి

: ఎంపీడీవో వెంకటేశ్వర్ రెడ్డి



**డోన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** డోన్ మండలంలో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని తాగునీటి సమస్య రాకుండా చూడాలని అధికారులకు సర్పంచులకు ఎంపిటిసి లకు సూచించారు శనివారం ఎంపీడీవో కార్యాలయం నందు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా చూడాలని అదేవిధంగా గ్రామాలలో ఉపాధి హామీ పని కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది కాబట్టి ప్రతి గ్రామంలో ఉపాధి హామీ పని చేపట్టి వలస నివారణ చేపట్టాల్సిన బాధ్యత మనపైన ఎంతో ఉందన్నారు కావున వలసల నివారించాలంటే ఉపాధి హామీ పనులను ఏర్పాటు చేయడం తప్ప మరొకటి ఉండదు కాబట్టి పనులు చేపట్టాలి అదేవిధంగా అన్ కంప్లెంట్ అయిన బిల్డింగులు వాటిని కూడా పూర్తి చేయాల్సి ఉంటుంది అన్నారు గ్రామాలలో సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రేగటి రాజశేఖర్ రెడ్డి జడ్పిటిసి బద్దల రాజకుమార్ మండల వైస్ ఎంపీపీ ఎర్రి స్వామి సర్పంచులు ఎంపీటీసీలు వివిధ ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాతా రమాబాయి కి ఘన నివాళీలు




**నందికొట్కూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి సంధర్భంగా పి.వి.రావు మాల మహానాడు నాయకులు ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. శనివారం స్తానిక కార్యాలయంలో డా.డి.వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతు ఆమె డా.బి.ఆర్.అంబేద్కర్ కు బలమైన అండగా నిలిచి ఉన్నత విద్యకు అండదండలుగా నిలిచిన మహిళ అని,బాబాసాహెబ్ తన జీవితాన్ని భారతదేశ సేవకు అంకితం చేయడానికి మరియు సామాజిక న్యాయం,సమనత్వం కోసం పోరాడడానికిఆమె దోహాదపడ్డారని వారు తెలిపారు. నాయకులు చెరుకు నడిపిన్న, బండారి శ్రీనువాసులు, ఆరే రాజు, చెరుకు శేఖర్, మధు,మర్రెడ్డి రవికుమార్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేడే టిడిపి ఆధ్వర్యంలో నందికొట్కూరులో మెగా జాబ్‌మేళా

**నందికొట్కూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఈ నెల 8వ తేదీ స్తానిక మార్కెట్ యార్డులో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు టిడిపి నాయకులు తెలిపారు. నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి కలిగించేందుకు నంద్యాల టిడిపి పార్లమెంట్ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు గౌరు వెంకటరెడ్డి, ఆధ్వర్యంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, పాణ్యం నియోజకవర్గం యువ నాయకులు గౌరు జనార్ధన్‌రెడ్డి, పర్యవేక్షణలో మెగా జాబ్ మేళా జరుగుతుం దని కావున నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వహాకులు తెలిపారు.

## విద్యాంజలి పై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ



**వెలుగోడు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** పట్టణంలో ని జిల్లా పరిషత్ ఉనన్నత పాఠశాలలో శనివారం మండల పరిదిలోని ప్రధానోపాధ్యాయులకు, విద్యా కమిటీ చైర్మన్లకు విద్యాంజలి కార్యక్రమంపై ఆకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ మాధవిలత శిక్షణ ఇచ్చారు. శిక్షణ కార్యక్రమంలో ఆయా పాఠశాలల అవసరమైన మౌలిక వసతులకు కావలసిన ఫర్నిచర్, తదితర వాటిని డోనర్ యాప్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. అదే విధంగా పాఠశాల మౌలిక వసతుల కోసం పాఠశాల అభివృది కోసం స్తానిక డోనర్స్ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలస్కో ప్రసన్న కుమార్, ఎంఈఓలు బ్రహ్మానాయక్, నాగబ్రహ్మయ్య, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం మొహిదీంన్, సిఎంపి కృష్ణమూర్తి, పిఆర్పీలు చంద్రహాసరెడ్డి, వెంకటరమణాచారి, సి.ఆర్.ఎం.టి.లు షకీల్ అహ్మద్, ఆరుణ, నాగన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ముక్కెళ్ళలో హోరాహోరిగా గిరక బండి పోటీలు



**తుగ్గలి, ఫి బ్రవరి 7, ప్రభాతవార్త :** మండల పరిదిలోని ముక్కెళ్ళ గ్రామంలో శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు మహోత్సవం సందర్భంగా అంతరాష్ట్ర గిరక బండి పోటీలను నిర్వాహాకులు ప్రారంభించారు, గిరక బండి పోటీలలో 12 జతలు దేశపు ఎద్దులు పాల్గొన్నాయి. ఈ పోటీలను వీక్షించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చారు. ప్రేక్షకుల కేరింతల మధ్య గిరక బండి పోటీలు ఉత్సాహభరితంగా కొనసాగాయి. మొదటి విజేతకు రూ.20 వేలు బండపల్లి మున్నెప్ప, రెండవ విజేతకు రూ.15 వేలు భోగ మునిస్వామి, మూడవ విజేతకు రూ.10 వేలు బీ.సీ.బొజ్జన్న, బుల్లేని రామయ్య, నాలుగవ విజేతకు రూ.5 వేలు, ఐదవ విజేతకు రూ.3 వేలును శ్రీశ్రీ మస్తానయ్య స్వామి కమిటీ ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఉరుసు మహోత్సవం సంధర్భంగా గిరక బండి పోటీల సంభరాలు గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నిర్వాహాకులు పాల్గొన్నారు.

## చంద్ర గ్రహాణ పోష్టర్లు విడుదల




**ఆస్పరి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** మార్చి 3వ తేదీన చంద్ర గ్రహాణం ఉంటుందని వాటికి సంభంధించిన పోష్టర్లను కుర్మా నారాయణ క్షేత్రం నిర్వాహాకులు నరేష్ ఆధ్వర్యంలో విడుదల చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు సహాజ సిద్ద, పురాతన ప్రాచీన మహిమాన్వత క్షేత్రం, సర్ప దోష నివారణకు, కుజదోష నివారణకు, సత్పలితాలు ఇచ్చే స్వయంభు నల్లగుట్ల శ్రీ కూర్మా క్షేత్ర దర్శనం చేసుకోవాలన్నారు. మండల పరిధిలోని అరిగెర గ్రామ సమీప కొండల్లో వెలసిన శ్రీకూర్మా నారాయణ ఆలయంలో చంద్రగ్రహాణ సమయంలో జరుగుతున్న విశేష పూజా మహోత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు, తలారి హానుమేష్, చిన్న రంగస్వామి, పూజారి వెంకటేష్, అనిమేష్, వెంకట్రాముడు, శివస్వాములు పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనలో నోరు మెదపని కూటమి నేతలు




**ఆలూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఆదోని జిల్లా సాధన అంశంలో కూటమి నేతలు నోర్లు మెదపక పోవడం సిగ్గు చేటని ఆలూరు జేఏసీ నాయకులు కత్తి రామాంజనేయులు, సిపిఐ రామాంజనేయులు అన్నారు. శనివారం ఆలూరులో జిల్లా కోసం చేపట్టిన రిలే దీక్షలు 58వ రోజుకు చేరుకుంది. దీక్షలో వివిధ గ్రామాల నుంచి రైతులు మరకట్టు ఎల్లప్ప, మల్లికార్జునగౌడ్, ఎల్లప్ప, బసవరాజు, మల్లేష్, చంద్రప్ప, శేఖన్న, దీక్షలో కూర్చోన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతు ఎమ్మిగనూరు నియోజకవర్గానికి వచ్చిన సి.ఎం.చంద్రబాబునాయుడుతో ఐదు నియోజకవర్గల ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు ఇతర ప్రజా ప్రతినిధులు ఆదోని జిల్లా అంశాన్ని ప్రస్తావించక పోవడం భాధాకరమన్నారు. దీని బట్టి చూస్తే ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్షను పట్టించుకోని పాలకులకు రానున్న స్తానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెబుతారన్నారు. దీక్షలకు సిపిఐ నాయకులు చపాల గోపాల్, మార్పు సంస్థ ప్రపతినిధి వేములరెడ్డి, మాజీ సైనికులు మహేష్, నగరడోన నాగేంద్ర సంఘీభావం తెలిపారు.

# ఆపద్బంధు..సీఎం సహానిధి - ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**జూపాడుబంగ్లా, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** పేదల ఆరోగ్య పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆరోగ్య శ్రీ పదజకం వర్తించని కేసులకు సంబందించి రోగులకు ముఖ్యమంత్రి సహయ నిధి ద్వారా ఆర్థికసాయం అందిస్తోందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని ఎంపిడిఓ కార్యాలయలంలో సిఎంఆఎఫ్ చెక్కుల పంఫిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జూపాడుబంగా్ల, తంగడంచ, పారుమంచాల, తూడిచెర్ల, తరిగోపుల గ్రామాలకు చెందిన 7 మంది బాదితులకు ఎమ్మెల్యే సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట ఆపన్న హస్తంలా నిలుస్తోందన్నారు. ఆరోగ్యశ్రీలో వైద్యం లేని వ్యాధులకు సంబందించిన ప్రైయివేట్ ఆస్పత్రిలో



వైద్యం పొ ందిన పేద,మధ్యతరగత వర్గాలకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిస్తున్నారన్నారు. కార్పోరేట్ ఆస్పత్రుల్లో లక్షలు ఖర్చు చేసిన వారు ఆందోళన పడాల్సిన అవసరం లేకుండా ఆర్థిక భరోసా అందిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి దరఖాస్తు చేసుకున్న వారందరికి సిఎం రిలీఫ్ పండ్ చెక్కులను అందిస్తున్నామన్నారు. సిఎం రిలీఫ్‌ఫండ్ సాయంపై లబ్ధిదారులు సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గోపిక కృష్ణ, తహాశీల్దార్ చంద్రశేఖర్ నాయక్, రాష్ట్రయాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్ల యాదవ్, మాజీ ఎంపిపి మందడి వెంకటరమణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ గుంద్రెడ్డి మోహన్‌రెడ్డి, సొసైటి ఛైర్మెన్ పిక్కిలి శ్రీనివాసులు, క్లస్టర్ ఇన్‌చార్జులు గిరీశ్వరరెడ్డి, సొంటి రవికాంత్,మాజీ సర్పంచ్ మందడి నారాయణరెడ్డి, జంగాల పెద్దన్న ,రవియాదవ్, సుధాకర్, రమణారెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, శివరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విశ్వాసం, రాజకీయ సాధనంగా మారకూడదు

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** తిరుమల లడ్డూ అంశంపై స్థానిక కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే, నంద్యాల వైఎస్ ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు కాటసాని రామ భూపాల్ రెడ్డి ఈ సందర్బంగా ఆయన మాట్లాడతూ తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు, పందికొవ్వు, గొడ్డుమాంసం కలిసిందంటూ సి ఎం చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, అవి తిరుమల వెంకటేశ్వర స్వామి ప్రతిష్టను, కోట్లాది మంది భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బ తీశాయని మండిపడ్డారు. రాజకీయాల కోసం దేవుడిని, ప్రసాదాన్ని వాడుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. లడ్డూ నెయ్యిలో ఎలాంటి జంతు కొవ్వులు లేవని దేశంలోని ప్రతిష్టాత్మక సంస్థలు ఎన్.డి. ఆర్.ఐ., ఎన్.డి.డి.బి. ల్యాబులు స్పష్టంగా



తేల్చినప్పటికీ చంద్రబాబు ఇంకా అబద్ధాల ప్రచారాన్ని కొనసాగించడం దురదృష్టకరమన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జరిగిన విచారణలో సీబీఐ కూడా జంతువుల కొవ్వు లేదని క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. వారు చేసిన తప్పులకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భక్తులకు క్షమాపణ చెప్పాల్సి ఉండగా, దర్యాప్తు సంస్థలపై, వైఎస్ఆర్సీపీ నాయకులపై దాడులు చేయిస్తూ ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. టిటిడి లడ్డూ ఒక వస్తువు కాదని, అది కోట్లాది భక్తుల విశ్వాసమని స్పష్టం చేశారు. భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే విధంగా తప్పుడు ఆరోపణలు చేయడం ఘోరమైన అపరాధమని, దేవుడిని రాజకీయ లాభాల కోసం వాడుకునే హక్కు ఏ రాజకీయ పార్టీకి లేదని కాటసాని రామభూపాల్ రెడ్డి తెలిపారు. చంద్రబాబు తప్పకుండా ప్రజలకు, శ్రీవారి భక్తులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైసిపి పార్టీ జిల్లా కార్యదర్శి అక్కిమి హను మంత రెడ్డి, వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెలవారీ నేర సమీక్ష నిర్వహించిన డిప్యూటీ కమిషనర్ పి. శ్రీదేవి



**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పి. శ్రీదేవి తన కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్లతో నెలవారీ నేర సమీక్ష నిర్వహించారు. నాటు సారా రహిత జిల్లాగా ప్రకటించిన నేపథ్యంలో పాత నేరస్తులపై నిఘా ఉంచి బైండోవర్ చేయాలని, నాటు సారా మానివేసిన వారికి ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పనపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. జాతరలు, పండుగల దృష్ట్యా పొరుగు రాష్ట్రాల మద్యం అక్రమ రవాణా అరికట్టేందుకు నిరంతర నిఘా, దాడులు కొనసాగించాలని సూచించారు. అలాగే గ్రేవ్ క్రైమ్, పొరుగు రాష్ట్రాల మద్యం కేసులు, గంజాయి మరియు నార్కోటిక్ డ్రగ్స్ కేసుల్లో దర్యాప్తు పూర్తి చేసి చార్జ్‌షీట్లు కోర్టుకు సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ రావిపాటి హనుమంతరావు, కర్నూలు జిల్లా ఎక్సైజ్ అధికారి మచ్చ సుధీర్ బాబు, నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్‌తో పాటు ఇతర అధికారులు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు స్థానిక శాసనసభ్యులకు ఆహ్వానం



**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరిగింది.శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డికి ఆహ్వానపత్రికను అందజేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతుగుంట రమేష్‌నాయుడు, దేవస్థానం కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి యం.హరిదాసు వేదపండితులు, ప్రధానార్చకులు కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో నియోజకవర్గం శాసనసభ్యులకు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాల అందజేయడం జరిగింది.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

**- నగరపాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్**



**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** నగరంలో మౌలికసదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తు అభివృద్ధి పనులను వేగవంతం చేసు్తన్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ పి విశ్వనాథ్ తెలిపారు. శనివారం 19వ వార్డులో హోసన్న మందిర్‌రోడ్డులోని రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డును పరిశీలించి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో వాకిటాక్ ద్వారా మాట్లాడారు. ప్రజాధనంతో చేపట్టే ప్రతి పనిలో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు. సిమెంటు ఇసుక గ్రావెల్ నీటీ నాణ్యతను పరిక్షించి ప్రమాణాలకు అనుగుణమైన పదార్థాలనే గుత్తేదారులు ఉపయోగించేలా ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది కట్టదిట్టంగా పర్యవేక్షించాలని అదేశించారు. కలెక్టరేట్‌లోని అన్నక్యాంటీన్‌ను పరిశీలించి ప్రజలకు అందించే భోజనం నాణ్యత పరిశుభ్రత ప్రమాణాలు ఎప్పుడు ఖచ్చితంగా పాటించేలా నోడల్ అధికారులు పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా స్వచ్చత పనులు తాగునీరు వంటి అవసరమైన సదుపాయాలు కల్పిస్తు సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అమినిటీస్ కార్యదర్శి శ్వేతరెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉశేన్ తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అంధించాలి -కేఈ



**పత్తికొండ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా వైద్య సిబ్బంది సమర్థవంతంగా పని చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యామ్‌కుమార్ అన్నారు. శనివారం పత్తికొండ ప్రభుత్వ వైద్యశాల ఆవరణంలో నూతనంగా రూ.5.75 కోట్ల నిధులతో నిర్మించనున్న ఆసుపత్రి అదనపు గదుల నిర్మానానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అనంతరం వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వ వైద్యశాలను పరిశుభ్రంగా నిర్వహిస్తున్నందుకు సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బంది సమయపాలన పాటించాలని, సమస్యలు ఉంటే తెలపాలని, తగినంత సిబ్బంది ఉన్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, స్తానిక నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# ఒంటెడుదిన్నెలో ఘనంగా.. మిన్నల్లా తాత ఉరుసు

**గోనెగండ్ల,ఫిబ్రవరి,7,ప్రభాతవార్త** మండల పరిధిలోని ఒంటెడుదిన్నె గ్రామంలో వెలసిన మౌళాలి తాత,మిన్నల్లా తాతల ఉరుసును శనివారం గ్రామస్థులు భక్తులు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారి దర్గాను ప్రత్యేక రంగులతో విద్యుత్ దీపాలతో అలంకరించారు.ఉరుసు సందర్భంగా ఉదయం నుంచి భక్తులు పెద్ద ఎత్తున స్వామివారికి ఫాతేహాలు సమర్పించారు.మొక్కులు తీర్చుకున్నారు. ఉరుసు కార్యక్రమానికి గ్రామస్థులే కాక చుట్టు పక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఉరుసు కార్యక్రమానికి హజరై స్వామివారికి ప్రత్యేక పూజలు



నిర్వహించారు ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ తిరుపతయ్యానాయుడు,రమణచౌదరి,తిమ్మారెడ్డి,ఉపేంద్రరెడ్డి,గ్రామాధ్యక్షుడు రమేష్‌ఆచారి,రాంపురం రఫిక్, పిల్లిగుండ్ల ఉల్లిగడ్డల రాయుడు,శివన్న,నాగన్న,సురేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**జిల్లా స్థాయి బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ:** మిన్నల్లా తాత ఉరుసు సందర్భంగా ఒంటెడుదిన్నె లో జిల్లా స్థాయి బండలాగుడు పోటీలను స్థానిక ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి శనివారం ప్రారంభించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవడం కోసం ఈలాంటి సాంప్రదాయాలు ఎంతో అవసరం అన్నారు.రైతుల జీవన విధానానికి అనసంధానమైన ఈ క్రీడలు గ్రామాలలో ఉత్సాహాన్ని నింపుతాయని తెలిపారు.ఈ బండలాగుడు పోటీలకు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 22 ఎద్దుల జట్లు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు.

# శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే , భక్తుల సౌకర్యాలు పరిశీలన

**: శ్రీశైలం పాదయాత్రగా తరలి వెళ్లే భక్తుల భద్రతకు పటిష్ట చర్యలు : జిల్లా ఎస్పీ**

**ఆత్మకూరు ఫిబ్రవరి7 ప్రభాతవార్త :** జిల్లాలోని మహా పుణ్యక్షేత్రమైన శ్రీశైలం లో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని దేశం నుంచి నలుమూలల నుండి తరలివచ్చి భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శనం కోసం తరలి వెళ్లే శివ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట చర్యలు తీసుకోవడంలో పోలీస్ శాఖ కీలకంగా పని చేయాలని నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ శరన్ శనివారం ఆత్మకూరు నుండి వెంకటాపురం మీదుగా శ్రీశైలంనకు వెళ్లే అడవి మార్గాన్ని పోలీస్ సిబ్బంది అటవీ శాఖ అధికారులతో కలిసి జిల్లా ఎస్పీ పర్యవేక్షణ చేశారు. అడవి మార్గంలో శ్రీశైలంకు పాదయాత్రగా తరలి వెళ్లే భక్తుల యాత్రపై జిల్లా ఎస్పీ



ప్రత్యేకంగా స పర్యటన చేపట్టారు ముందుగా నాగలూటి గూడెం, వీరభద్ర స్వామి టెంపుల్, అడవిలో గల బేస్ క్యాంప్ మొదలగు ప్రాంతాలలో పర్యటించి పోలీస్ సిబ్బందికి అటవీ శాఖ అధికారులకు సలహాలు సూచనలు అందించారు అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని వెంకటాపురం మీదుగా శ్రీశైలంకు వెళ్లే పాదయాత్రగా తరలి వెళ్లే మార్గాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ మార్గంలో భక్తుల సౌకర్యార్థం ఆహారం ,నీరు తదితర సౌకర్యాలను కల్పించడంతోపాటు భక్తుల భద్రత కొరకు కాలినడక మార్గాన్ని పోలీస్ బాంబ్ డిస్పోజల్ టీం సహాయంతో తనిఖీ చేయడం జరిగిందని, జిల్లా స్పెషల్ పార్టీ సిబ్బందిచే కాలినడక మార్గాన్ని పోలీసు స్వాధీనంలోనికి తీసుకొని భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీరి వెంట, ఆత్మకూరు డిఎస్పి ఆర్. రామంజి నాయక్, ఆత్మకూరు అర్బన్ సీఐ ఓ.మహేశ్వర్ రెడ్డి, పాములపాడు ఎస్ఐ తిరుపాలు హోంగార్డు అమీర్ , బైర్లూటి రేంజ్ అధికారి కృష్ణ ప్రసాద్ నాగులూటి డిప్యూటీ రేంజ్ అధికారి జాకీర్ హుస్సేన్ అటవీశాఖ, పోలీస్, సిబ్బంది, పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారులు చూస్తూ ఎలా ఉరుకుంటున్నారు

**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** వైయస్సార్సీపి ప్రభుత్వంలో కల్లూరు మండలం తడకనపల్లె గ్రామ సర్వే నంబర్ 86లో ఇల్లు లేని నిరుపేదలకు వైసీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాలను మంజూరు చేసింది.నిరుపేదలకు ఇచ్చినటువంటి ఇళ్ల పట్టాలను కొంతమంది అక్రమంగా ఆక్రమించడమే కాకుండా, జగనన్న లే అవుట్లను తొలగించి, అక్రమంగా ఆక్రమణలు చేస్తుంటే పట్టి పట్టనట్టుగా రెవెన్యూ అధికారులు ఎలా చూస్తూ ఉరుకుంటున్నారని వైసిపి పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రశ్నించారు.దీనిపై గతంలోనూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలిపారు. ఇలాంటివి పునరావృతం అయితే సహించేది లేదని ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలను యధావిధిగా కొనసాగించాలని లేనిపక్షంలో వారికి సరైన గుణపాఠం చెప్తామని కాటసాని హెచ్చరించారు.సర్వే నంబర్ 337లో లెవెలింగ్ అని తడకనపల్లె గ్రామంలో అనేక చోట్ల గ్రావెల్ తవ్వకాలు భూ ఆక్రమణలు జరుగుతున్నాయని గతంలో వైసీపీ ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు ఇవ్వకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఇది సరైన పద్ధతి



కాదని వారికి తెలిపారు.అర్హులైన వారికి గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను అందించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామిక.. రచయితల వేదిక

**కర్నూలు సీటీ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ఎనిమిదవ రాష్ట్ర మహాసభలు కర్నూలు నగరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం నగరంలోని కెవిఆర్ కళాశాలలోని అనిశెట్టి రజిత ప్రాంగణంలో ద్రావిడ సమాజ సాహిత్యాలు సారూప్యత ఐక్యత పోరాటం పేరుతో ఈ సభలను ప్రారంభించారు. ప్రారంభానికి ముందు ప్రజాస్వామ్యక రచయితల వేదిక జాతీయ కార్యదర్శి డాక్టర్ ఎండ్లూరి మానస, జాతీయ నాయకులు , కుంజా కళ్యాణి, రాజ్యలక్ష్మి, మారుతి పౌరోహితం, కళాశాల ప్రిన్సిపల్ వెంకటరెడ్డి పతాకావిష్కరణ చేశారు. ప్రారంభ సభకు కీనోట్ ప్రసంగాన్ని ఆంధ్రజ్యోతి పత్రిక పూర్వ సంపాదకులు ప్రముఖ రచయిత కే శ్రీనివాస్ అందించారు. ద్రావిడ భాషల పట్ల అవగాహన పెరుగుతుందని ఒకరకంగా ద్రావిడ భాష ఉద్యమం రాబోతుందన్న సంకేతాలు కనిపిస్తున్నాయని అన్నారు. ద్రవిడ భాషల్లో విస్తృతమైన సాహిత్యం ఇప్పటికే లభిస్తున్నదని అయితే లిపిలేని భాషల పట్ల మరింత పరిశోధన కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. పరస్పరం భాష సాహిత్య కార్ల మధ్య సాహిత్యం పెరిగే వాతావరణం ఈ శతాబ్దం చూస్తున్నదని అన్నారు. ప్రారంభ సభలో అంబేద్కర్ 1 పుస్తకాన్ని ప్రముఖ కవి జి వెంకటకృష్ణ ఆవిష్కరించారు. పుస్తకాన్ని మెట్టు రవీందర్ సమీక్షించగా సభను సింగరాజు రమాదేవి నిర్వహించారు. అనంతరం అనిశెట్టి రజిత స్మారకోపన్యాసం ప్రముఖ సాహితీవేత్త కాత్యాయని విద్మహే ఇచ్చారు. ద్రవిడ భాషా సమాజంలో అన్య భాషల ప్రమేయం వల్ల జాతి మనుగడకే ప్రమాదం అని అన్నారు. బలవంతంగా ద్రవిడ సమాజంలో ఇతర భాషలను మన భాషల్ని పడేస్తున్నారని అన్నారు. సభను డాక్టర్ ఏ విద్యా దేవి నిర్వహించారు. అనంతరం జరిగిన మొదటి ప్రసంగంలో ద్రావిడ భాషా కుటుంబం ప్రాచీన సాహిత్య సంస్కృతులు అనే అంశంపై ప్రముఖ సాహితీవేత్త మార్క్సిస్టు విమర్శకులు కల్లూరి భాస్కరం ప్రసంగించారు. ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్న భాష ఉద్యమం ద్రవిడ భాషల ఉనికిని నిలబెడుతుందని ఈ ఉద్యమం భాషలకు ప్రాణ ప్రతిష్ట చేసినట్లు అవుతుందని అన్నారు. అనంతరం జరిగిన రెండవ సెషన్ లో ఆధునిక ద్రావిడ భాషా సాహిత్య సంస్కృతులు అనే అంశంపై ప్రముఖ సామాజికవేత్త జి భార్గవ ప్రసంగించారు. శాంతి ప్రబోధ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భార్గవ మాట్లాడుతూ దేశంలో ద్రావిడ



భాషా యుద్ధం అనివార్యం అని అన్నారు. మార్క్సిస్ట్ అవగాహనతో నిర్దిష్టమైన శాస్త్రీయ పద్ధతిలో ద్రవిడ భాషల పై అవగాహన పరిశోధన నిరంతరం జరగాల్సిన అవసరం ఉందని ఈ తరహా భాష ఉద్యమాన్ని సాహితివేత్తలు భుజానికి ఎత్తుకొని భాషా ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సభలో ప్రరవే నాయకులు డా. సుభాషిణి, డా. గంధం అరుణ, డాక్టర్ ఆదిలక్ష్మి, నిర్మలా రాణి, సుజాత, విరసం నాయకులు నాగేశ్వర చారి, పాణి, డిటిఎఫ్ నాయకులు కే రక్తం ఏసేపు, సుబ్బరాయుడు, కవులు ఎస్ డి వి అజీజ్, తెలుగు వెంకటేష్, రసూల్, సాహితీ స్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, ఆదోని డివిజన్ గౌరవాధ్యక్షులు ఎన్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# మైపర్‌లో క్యాన్సర్ అండ్ హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 7: ప్రభాతవార్త:** మైపర్ కళాశాల అడిటోరియంలో క్యాన్సర్ మరియు హెచ్‌పివి వ్యాక్సిన్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరయిన డా.కె సుధీర్‌రెడ్డి, కన్సల్‌టెంట్ మెడికల్ అంకాలజిస్టు మరియు హిమటాలజిస్టు క్యాన్సర్‌కు కారణాలు, లక్షణాలు నివారణ చర్యలపై సమగ్ర అవగాహన కల్పించారు. హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పివి) కారణంగా సర్వైకల్ క్యాన్సర్ వంటి అనేక క్యాన్సర్‌లు కలుగుతాయని వాటి నివారణకు హెచ్‌పివి వ్యాక్సిన్ ఎంతో కీలకమని ఆయన వివరించారు. ముందస్తు స్క్రీనింగ్, సరైన జీవనశైలి మరియు వ్యాక్సినేషన్ ద్వారా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ



**తుగ్గలి,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్కెళ్ళ గ్రామంలో శనివారం జరిగిన శ్రీశ్రీశ్రీ మస్తానయ్య స్వామి ఉరుసు సంధర్భంగా పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ మస్తానయ్య స్వామి దర్గాను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సంధర్భంగా స్తానిక వైసిపి నాయకులు ఆమెకు శాలువా పూలమాలలతో ఘనంగా సత్కారించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖసంతోషాలతో ప్రశాంతంగ ఉండాలని కోరుతు స్వామివారికి పూజలు చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యాక్షులు జిట్టా నగేష్ యాదవ్, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణ్‌రెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యాక్షుడు అట్లా గోపాల్‌రెడ్డి, స్తానిక నాయకులు బండపల్లి చంద్రన్న, గిడ్డయ్య, బండపల్లి వెంకటేష్, గోవర్ధన్‌రెడ్డి, రంగడు, లక్ష్మణస్వామి, చిరంజీవి, మున్నెప్ప, డిష్ సూరి, చంద్రశేఖర్ యాదవ్, గుడుంబాటి రామనాయుడు, రాజు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు,

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ కు ఆహ్వానం



**శ్రీశైలం ప్రాజెక్టు ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** శ్రీశైల మహాక్షేత్రంలో ఫిబ్రవరి8 నుండి 18 వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నాయి.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులను ఆహ్వానించడం జరిగింది. నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనికు శనివారం నాడు కార్యాలయంలో శ్రీశైల దేవస్థానం అధికారులు కలిసి ఆహ్వానపత్రికను అందజేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో ఏఈఓ స్వాములు,ధర్మకర్తల మండలి సభ్యులు, అర్చక స్వాములు కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమములో జిల్లా కలెక్టర్ కు వేద ఆశీర్వచనంతో శేషవస్త్రాలు, ప్రసాదాల అందజేయడం జరిగింది.

# బ్రహ్మోత్సవాలకు రావాలంటూ ముఖ్యమంత్రికి ఆహ్వానం



**మహానంది, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానంది క్షేత్రంలో ఈనెల 13వతేది నుండి జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధానిలు బ్రహ్మోత్సవాల ఆహ్వానపత్రికను అందజేశారు. శనివారం ఆమరావతి కార్యాలయంలో ముఖ్యమంత్రిని కలిశారు. అనంతరం ముఖ్యమంత్రి ఆలయ సాంప్రదాయ ప్రకారం శ్రీకామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వారి ప్రసాదం, మెమోంటోను అందజేశారు. అనంతరం ఐటి విద్యశాఖ మంత్రి నారా లోకేష్ కార్యాలయానికి వెళ్లి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను అందజేశారు. ఈకార్యక్రమంలో వేదపండుతులు హనుమంతు శర్మ, అర్చకులు జనార్ధన్‌శర్మ, శంకరయ్య శర్మ, సూపరింటెండెంట్ నీలకంటేశ్వర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సి.ఎం.రిలీఫ్ పండ్ ఓ వరం




**నందికొట్కూరు,ఫి బ్రవరి 7,ప్రభాతవార్త:** మధ్య తరగతి పేద వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ వరం లాంటిదని దీనిని సద్వినియోగం చేసుకొని అందరు ఆరోగ్య వంతులుగా ఉండాలని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. శనివారం స్తానిక మండల పరిషత్ భవనంలో వివిధ గ్రామాలకు చెందిన వారికి మంజూరు అయిన సి.ఎం.రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతు కూటమి ప్రభుత్వం నిరంతరం బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందన్నారు. కోనేటమ్మపల్లి గ్రామానికి చెందిన అయ్యన్నకు రూ.71,922, కోళ్ళబవాపురం బొల్లి సరస్వతమ్మ రూ.32,466, కావేటి మహేశ్వరి రూ.20,541, తోకల లలితమ్మ, రూ.32,100, దామగట్ల గ్రామం బి.మద్దిలేటి రూ.30 వేలు, బోయ సుబ్బమ్మ రూ.30 వేలు, నందికొట్కూరు బోయ శ్యామలరూ.20,084, చాకలి స్వర్ణకుమార్ రూ.30,541, పింజరి అలీంభీ రూ.32,255, పక్కిర్గారి సీతమ్మ రూ,1,05,000లు,శీలం మంజుల రూ.31,084, లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ది అధికారి సుబ్రమణ్యంశర్మ, సింగిల్ విండో చైర్మన్లు మద్దూరు హరిసర్వోత్తమరెడ్డి, ఎస్.ముర్తుజావలి, కౌన్సిలర్ జి.బాస్కర్‌రెడ్డి, లబ్దిదారులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వాహనం డి.. వ్యక్తి మృతి ?

**ఆదోని క్రైమ్ ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఆదోని మండలం బసాపురం గ్రామ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి వాహనం ఢీకొట్టడంతో మృతి చెందినట్టు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నామని ఇతను తెలంగాణ నిజామాబాద్ జిల్లా ఆత్మకూరు చెందిన వ్యక్తిగా గుర్తించామని మరికొన్ని వివరాలు తెలియాల్సి ఉంది కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాను అని ఇస్వి ఎస్ఐ మహేష్ తెలిపారు

